# అడల్ట్ ఓ గేమ్

తిరుమలశ్రీ

నిర్ఘాంతపోయి ౦ది ప్రమద.

సుప్రభాతవేళ గగనపథంలో ప్ర శాంతంగా విహరిస్తున్న పక్షి ల్లా హఠాత్తుగా ఏ రాటా దెబ్బ తగిలి గిజగిజ కొ ట్టుకున్నట్లు విల ల్లాడిపోయింది ఆమె మ సు.

సూర్యుడు పశ్చి గాద్రిన ఉదయించి న అంతగా ఆశ్చర్యపోయేది కా మో!... నమ్మలేన ట్లుగా భర్త ముఖంలోకి చూసిం ది.

''ఎస్ డియర్! అయాం ాట్ జోకింగ్- నా ఫ్రెండు ాోద్, నేనూ బాసమ్ ఫ్రెండ్స్‌మన్న విషయ నీకు తెలిసిందే. మా మధ్య ఎటువంటి అర మరికలూ లేవు. చదువు- సం స్కారం, ఆస్తి- అంతస్తూ, అందము- చందము... ఓహ్, యూ నేమ్ ఎనీథింగ్... సమవుజ్జీలమే! ఆ ఫ్యామిలీత మనకున్న బాండేజ్‌ని బలపరచుకునేందుకిది మరిం దోహదమవుతుంది. ఎ గుడ్ ఆపర్చ్యునిటీ' కాజువల్‌గా చెప్పుపోతూన్న భర్త అ ాష్ పలుకులకు అవాక్కయింది ప్రమద.

పీజీ పూర్తి చేయగానే అ ాష్‌తో ఆమె వివాహం జరిగిపోయింది ఏడ ది క్రితం.

అవినాష్ ఓ మల్టీనేషనల్ ంపెనీలో సిస్టమ్స్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. లకు దాదాపు యాభై వేలు సంపాదిస్తున్నా . తెలివైనవాడు. చూపులకిద్దరూ 'మేడ్ ఫర్ ఈ చ్ అదర్' పెయిర్‌లా ముచ్చటగా వుంట రు.


అవినాష్‌కి సోషియల్ లైఫ్ పట్ల మోహమూ, మొగ్గు ఎక్కువ. తరచు క్లబ్బులకు, గ్యాదరింగ్స్‌కి హాజరవు ంటాడు. ప్రమదకు అటువంటి వాటిపైన అం తగా ఆసక్తి లేదు. కాని, జీవితాలను పంచుకున్న కొత్త జంట తాము. ఒకరినొకరు అర్థం చేసుకోవ నికి కొంత సమయం పడుతుంది. ఒకరి భిరుచులను మరొకరు గౌరవించడం అవస ం. అందుకే పెద్దగా ఇంటరెస్టు లే పోయినా భర్త ఉత్సాహపు పొంగుపైన చ ళ్ళు చిలకరించడం ఇష్టం లేక అతను సుకువెళ్లిన పార్టీకల్లా వెళ్లడం అలవాటు చే ు కుంది.

మనిషి చేత సృష్టించబడిన 'మనీ', 'మ ని'షిలో విడదీయలేని భాగంగా ఎలా అతుక్కు యిందో... తన సృష్టికి కారకులైన మనిషినే ఆ బొమ్మను చేసి ఎలా ఆడిస్తోందో... కళ్లారా చూసింది. అర్థం' కుహనా నాగరికతకు ఎలా అద్దం పడుతోందో, ఎల వూపిరి పోస్తోందో, ఎన్ని అ ర్థాలకు దారితీస్తున్నదో కూడా చక్కగా అవగాహన చేసుకుంది. 'నాగరికత' వలువలో, సంస్కారపు ముసుగులో సాగుతూన్న రభసకు, రసాభాసకు సాక్షీభూతమైంది. 'ఐ విట్నెస్'గా మిగిలిపోయింది.

అయినా భర్తను నిరుత్సాహపరచడం ఇష్టంలేకనైతేనేమి... ఆ 'ప్రివిలేజ్డ్' సొసైటీనీ, ఆ 'క్లోజ్డ్ డోర్' 'నాగరికత'నూ మరింత క్షుణ్ణంగా పరిశీ చాలన్న కుతూహలంతోనైతేనేమి... భర్త రమ్మన్నప్పుడల్లా మానకుండా వె తూనే వుంది ప్రమద- క్లబ్బులకూ, పా కూను.

అయితే-

తన భర్త ఆధునిక నాగరికత ఇలా 'వెర్రితలలు' వేస్తుం వూహించలేకపోయిం అందుకే అతని ప్ర పాదన ఆమె గొప్ప షా కలిగించింది. అ పలుకులు తన చెవులను తానే నమ్మలే యింది... ఎ వంటి 'పిచ్చి యినా ఒక పరిధి వరకే. ధులు దాటితే సహించతరం కాదు. ఎ కైనా భర్త తనను పరీక్ష న్నాడా అ



సందేహం గకపోలేదు. కాని, అది పరీక్ష కాదనీ, దారుణమై శిక్ష అనీ నిర్ధారణ డంతో వొళ్లు కుత కుతా వుడికిపో

యింది. అతని ప్రతిపాదనను తీవ్రంగా ఖండించింది ప్రమద. అసహ్యించుకుంది. కళ్ళలో విస్ఫులింగాలను కురిపించింది.

భార్య వ్యతిరేకించే కొద్దీ అవినాష్‌లో పట్టుదల పెరిగింది. పంతం హెచ్చింది. ప్రమద తన భార్య. జీవితాంతము తనను భరించే భర్త కోర్కెలను తీర్చడం, చెప్పుచేతలలో మెలగడమూ భార్య ధర్మం. పెళ్లయ్యాక స్త్రీకి స్వంత ఆలోచనలు, అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు అంటూ వుండకూడదు. భర్త అభీష్టాలే తన శిరోధార్యాలు కావాలి. తాళి కట్టినవాడు నిప్పుల్లో దూకమంటే ఆమె దూకాలి. కాదనే, ఎదిరించే హక్కు, ధైర్యము ఆమెకు వుండకూడదు. ఇది 'భార్య' పట్ల అవినాష్‌కున్న అవగాహన, అహంకారమూనూ!

అందుకే, ''ఇది మేము ఎంతో ఆలోచించి మక్కువ పడి చేసుకున్న నిర్ణయం. ఆ నిర్ణయాన్ని కాదనే హక్కు ఎవరికీ లేదు. చివరికి భార్యలకైనా సరే!...సాయంత్రం నేను వచ్చేసరికి తయారై సిద్ధంగా వుండు. రాత్రికి డిన్నర్ వగైరాలన్నీ అక్కడే. పిచ్చిపిచ్చి ఆలోచనలతో పెంకితనం చేస్తే నష్టపోయేది నువ్వే. ఆ విషయం గుర్తుంచుకో'' అంటూ తెగేసి చెప్పేసి ఆఫీసుకి వెళ్ళిపోయాడు అవినాష్.

కత్తి నూరుతున్న కసాయివాడి వంక నిస్సహాయంగా చూస్తున్న కట్టి పడేసిన మేకపిల్లలా, వెళుతున్న భర్తవైపు వెర్రిగా చూస్తూ వుండిపోయింది ప్రమద. అలా ఎంతసేపు వుండిపోయిందో తెలియదు. వినోద్ భార్య అఖిల వచ్చేంతవరకు స్పృహలోకి రాలేదామె.

అఖిల వస్తూనే ''అక్కా!'' అంటూ ప్రమదను కావలించుకుని భోరుమంది.

ప్రమద తెల్లబోయి, ''అఖిలా! ఏం జరిగింది?'' అంటూ ఆమెను సముదాయించబోయింది.

అఖిల దుఃఖం ఆపుకుంటూ, ''అక్కా! బావగారు నీకేమీ చెప్పలేదా?'' అడిగింది.

ప్రమదకు విషయం అర్థమైపోయింది. ''చెప్పారు'' అంది మెల్లగా.


''అందుకు నువ్వు వొప్పుకున్నావా, అక్కా?'' అనడిగింది అఖిల ఆత్రుతగా.

ప్రమద చిన్నగా నిట్టూర్చి, ''మగువల ఇష్టాయిష్టాలతో లెక్కేముంది ఈ మగపురుగులకు?'' అంది.

''అంటే...? ఈ నైచ్యానికి నువ్వు అంగీకరించినట్టేనా? చెప్పక్కా!'' ప్రమద జవాబుకి మొదట తెల్లబోయినా, తరువాత ఆవేశంతో ఆమెను కుదిపేస్తూ అడిగింది అఖిల.

ప్రమద చిన్నగా నవ్వి- ''మన ఇష్టాయిష్టాలతో మన వాళ్ళకు అవసరం లేదన్నానేగాని నేను ఆమోదించానని ఎక్కడ చెప్పాను?'' అంది.

పాలిపోయిన అఖిల ముఖంలో వెలుగు పొడచూపింది. ''అక్కా! అసలు విషయం తలుచుకుంటేనే నాకు చచ్చిపోవాలనిపిస్తోంది. ఇందులోంచి ఎలాగైనా నువ్వే గట్టెక్కించాలి'' అంది ప్రాధేయపడుతున్నట్లుగా.



# సిడ్నీ ఒలింపిక్స్ చిహ్నాలు

ప్రపంచ లేదా ఖండాల స్థాయి ఆటలపోటీలలో మస్కట్ ఒకటి ఎన్నుక ఎంపిక అవుతుంది. ఇది అందరికీ తెలుసు. పులి లేదా సింహం లేదా ఒక జాతీయ చిహ్నం డిస్నీ కార్టూన్ స్థాయిలో రూపొంది చూపరులకు విశేష ఆనందం కలిగిస్తుంది. అది మరపురాని అనుభవంగా రూపొందుతుంది.

అటువంటిది రాబోయే ఆస్ట్రేలియా ఒలింపిక్ క్రీడలకు ఏ చిహ్నా మస్కట్‌లాగా ఎంపిక అవుతుందో క... వెంటనే కంగారూ లేదా కొయాలా (టెడ్డీబేర్ అసలు రూపం) అని ఎవరైనా అంటారు. కాని వాస్తవానికి ఈ ఊహ దూరం అయింది. ఆస్ట్రేలియన్ ప్రజలు వేరుగా ఊహించారు.

ఆ ఖండం చిత్ర విచిత్ర జంతువులకు ఆలవాలం. కంగారూ (ఆ దేశ క్రికెటర్లు 'కంగారూలు') కొయాలా (ఇది టెడ్డీబేర్‌గా దశాబ్దాలుగా బాలబాలికలకు సుపరిచితం) అందరికి తెలిసినవే కదా. వే...జాతి జంతువులను ఎంపిక చేయాలని అనుకొన్నారు. వాటిని సిడ్ (Syd) మిల్లి (Millie), ఓలీ (Olly) అన్నారు.

సిడ్ అనేది ప్లాటిపస్. ఇది ...విధ జంతులక్షణాల సమ్మేళనం. ముక్కు బా... లక్షణం. కాని ఈకలకి బదులు క్షీరదాల...గా వెంట్రుకలు ఉంటాయి. పోనీ క్షీరద... కదా పాలిస్తోంది అనుకుంటే పిల్ల...కనకుండా పక్షిలాగా గుడ్లు పెడుతుంది. ...తోకచూస్తే బీవర్, శరీరం ఆకారం చూస్తే ఆటర్. వేరు వేరు జంతు లక్షణాల ఎలగాపులగంగా బ్రహ్మ సృష్టించిన విచిత్ర జంతు స్వరూపం, పైగా ఎక్కడా లేని విషగోరు ఉంటుంది. నీటి ఒడ్డున నేలలో 20 మీటర్ల వరకు దూరంగా బొరియలు చేసుకొని నివసిస్తుంది.

ఇక దీని దగ్గర బంధువే మన ఒలింపిక్స్ మిల్లి. ఎఖిడ్నా అంటారు. మన ముళ్ళపందికి సమీప లక్షణాలు ఉంటాయి. ఇది కూడా గుడ్లుపెట్టి పిల్లలకి పాలు ఇస్తుంది. దీని విశేషం సుమారు 20 సెం.మీ పొడవు నాలుక, బహు జిగటమయం. దానితో చీమలు, చెదపురుగులను సుష్టుగా తింటుంది. మొత్తానికి పై రెండింటి పిల్లలు పుట్టగానే తీసి ఒక టీ స్పూనులో నాలుగు, అయిదింటిని ఉంచవచ్చు.

ఇక మూడోది ఓలీ. ఇది ఒక కింగ్‌ఫిషర్ పక్షి. కింగ్‌ఫిషర్‌లు ప్రపంచ వ్యాప్తంగా కనబడతాయి. చేపలు ముఖ్య ఆహారం. కాని దీని విషయమే వేరు. దీనిని కూక బుర్రా అంటారు. దీని అరుపు విశేషమైనది. అచ్చం మనవాళ్ళు సంతృప్తిగా గట్టిగా నవ్వినట్లుంటుంది. ప్రతిరోజూ ఉదయం, సాయంకాలం చెట్ల చివరికి పోయి మరీ ప్రకటనల మాదిరి అరుస్తాయి. ఆస్ట్రేలియా వాసులకు ఓలీ ప్రీతిపాత్రమైన పక్షి. చెదపురుగులతో మొదలు పాముల వరకు దీని ఆహారం. ఆఫ్రికాలోని కింగ్‌ఫిషర్ తరువాత ఇదే పెద్దది. 45 సెం.మీ. వరకు ఉంటుంది. దీని అరుపులకు మెచ్చి 'బుష్‌మన్స్ క్లాక్' అన్నారు.

ఆ విధంగా ఆస్ట్రేలియా వాసులు మా దేశంలో ఎలాంటి చిత్ర విచిత్ర జంతు పక్షి సంతానం ఉందో చూడండి అని ప్రకటిస్తున్నారు.

1968 శీతాకాలం ఒలింపిక్స్ నుంచి అన్ని రకాల అంతర్జాతీయ ఆటలపోటీలకి మస్కట్‌లు ఎంపిక అవుతున్నాయి. ఏది ఏమయినా మస్కట్‌లు మంచి వ్యాపార సాధనాలు. ఆ పేర్లతో ఎన్నెన్నో వాణిజ్య ఉత్పత్తులు సాగిపోతూ ఉంటాయి. ధనరాసులను గుమ్మరిస్తాయి. కాని సమాజానికి హాని కలిగించే వేటికీ వీటి చిహ్నాలను వాడరాదని నిబంధనలు జారీ చేస్తున్నారు.

**- జమ్మి కోనేటిరావు**

''మునిగినా, తేలినా ఇద్దర యా కలిసే చేద్దాం. ఆందోళ చెందకు, అఖిలా!'' అంటూ ఆమెను ఓ ర్చింది ప్రమద.

★★★

నగర శివార్లలో వున్న ఫామ్ హౌస్...

అందులో అందమైన గెస్ట్‌హ స్. అవినాష్ మిత్రుడిది అ ఆ మిత్రుడు స్టేట్స్‌లో వుంటున్నాడు.

రాత్రి తొమ్మిది గంటలవుతో ంది.

గెస్ట్‌హౌస్ లాంజ్‌లో కూర్చ ని కాక్‌టెయిల్‌లో బిజీగా వ న్నారు అవినాష్, అతని మిత్రుడు వినోద్. ఫారిన్ సరుకుతో గొంతులను అభి కిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు... పెగ్గు పెగ్గుకీ వారి హ్రరిట్సు పెరిగిపోతున్నాయి. రౌండ్ రౌండ్‌కీ కోరికలు వేగం పుంజుకుంటున్న యి.

''పూర్‌గాళ్స్! మనతోపాటు అమృతపానం చేయమంటే సేమిరా కాదన్నారు. ఐ పిటీ దెమ్! రియ లీ!'' అన్నాడు అవినాష్. మాట తడబడకపోయినా ముద్ద గా మారింది.

''డోంట్ వర్రీ బ్రదర్! సుర పానం మిస్సయి తేనేం సురలోక యానం ప్రాప్తిం ందిగా. కొత్త రుచులతో సరికొత్త అనుభవంతో అమరలోకా లనే చుంబిస్తారు. ఎస్, ఐ ప్రామి యూ!'' అన్నాడు వినోద్, నిషా తెచ్చిన ష షీని గళంలో మిళాయిస్తూ.

''రైట్! ఐ అగ్రీ విత్ యూ' అన్నాడు అవినాష్.

సీసాలలోని నిషా తలలోకి ( ాన్స్‌ఫర్ కావ డంతో లేచి నిలుచున్నారు మిత్ర ిద్దరూ. గదుల వైపు నడిచారు. పక్కపక్కనే వు బెడ్‌రూమ్స్ అవి.

''కంగ్రాట్స్ బ్రదర్! కొత్త ర కాయ రుచి చూడ బోతున్నావు. ఆల్ ద బెస్ట్!'' అ యూ షేక్ హ్యాండిచ్చాడు అవినాష్ వినోద్‌కి.

''ఐ టూ కంగ్రాచ్యులేట్ య ా, బ్రదర్! తినబోతూ రుచి అడక్కూడదం టారు. అయినా అడక్కుండానే ప్పేస్తున్నాను. యూ ఆర్ ల క్కీ! ఎంజాయ్ యువర్ సెల్ఫ్... బెస్టాఫ్ లక్!'' ంటూ అవినాష్ చేతులు పట్టు కుని వూపేశాడు వినోద్.

బ్లూలాంప్ కాంతిలో వింత ాగసులను ఈనుతున్న ఆ గ లో అడుగుపెట్ట గానే గుప్పుమన్న సుగంధాలకు వశుడైపోయాడు అవినాష్. ఆ నీలి కాంతిలో. ..మత్తెక్కిన అతని కన్నులకు... డ్‌కవతల నిలుచున్న ఆమె క పించింది.

''హాయ్ డాలింగ్!'' అన్నాడ హుషారుగా.

మత్తెక్కించే గదిలోని వాతా రణం... కళ్లెదుట నిలుచున్న ందాల అతివ... కొత్త రుచుల ఆలోచనా మత్తు... తలకెక్కిన నిషా... క్షణం కూడా ఆగనివ్వడం లేదతన్ని... వె తలుపులు మూసేసి ఆమె వైపు అడుగులు వేశాడు.

గోడవైపు తిరిగి తలవంచుకు నిలుచుందామె.

''కమాన్ డియర్! సిగ్గులు కౌగిట్లో వొలకబోయాలిగాని ఇ గోడపాలు చేస్తే ఎలా?'' అంటూ ఆమెకు చేరువగా వెళ్లా డు.

''అఖిలా యూ ఆర్ సో స్వీట్... బ్యూటీఫుల్... నా స్పర్శతో నీ యవ్వనపు వీణ సరిగమలు పలకాలి. కమాన్'' అంటూ ఆమె చుట్టూ చేతులు వేసి తనవైపు త్రిప్పుకున్నాడు.

అదే క్షణంలో గదిలో ట్యూబ్‌లైట్ వెలిగింది, బ్లూ లైట్‌ని మింగివేస్తూ.

వెలుతురులో ఆమె వదనంలోకి చూసిన అవినాష్ షాక్ తిన్న వాడిలా వెనక్కి గెంతాడు ఆమెను వదిలేసి.

''లతా...!?'' అన్నాడు అప్రయత్నంగా.

''ఎస్. లతనే! బానే గుర్తు పట్టావే!'' అందామె సూటిగా.

ఆమె వదనంలోకి చూడ్లేక, ఆమె చూపులను తట్టుకోలేక తల వంచుకున్నాడు అవినాష్. ''నువ్వు... ఈ వేళప్పుడు... ఇక్కడ... ఇలా...?'' గొణుక్కుంటున్నట్లుగా అన్నాడు.

''ఏం ఆగిపోయావేం? కానీ...'' ఘాటుగా అంది అవినాష్ సొంత చెల్లెలయిన సుమలత.

''లతా! నువ్విక్కడికి ఎలా... ఎందుకొచ్చావ్?'' తడబడ్డాడతను.

''నీ కామాగ్నిలో నేనూ ఓ సమిధనవుదామని వచ్చాను'' అందామె తీవ్రంగా.

అవినాష్‌కి కోపం పొంగుకొచ్చింది. ''పిచ్చి పిచ్చిగా వాగకు. నేను నీ అన్నను'' అన్నాడు.

''ఔను. నువ్వు నా అన్నవి. నేను నీ చెల్లెల్ని. మరి అఖిల ఏమవుతుంది నీకు? చెల్లెలు కాదా? నీ రక్తం పంచుకుని పుట్టినవాళ్లు మా త్రమేనా అక్కా చెల్లెళ్ళు? పరాయి స్త్రీలు కారా?'' ఆవేశంగా అందామె. ''నీకు కావలసింది ఆడదాని శరీరమేగా? వావివరుసలు కావుగా? అందుకు అఖిల అయితేనేం నేనయితేనేం?''

ఏమనాలో తోచలేదతనికి, పరిస్థితి తేటతెల్లమయిపోయింది. ప్రమద తమ ప్లాన్‌ని సుమలతతో చెప్పి ఆమెను రెచ్చగొట్టి తన మీదికి వుసిగొలిపింది. తోబుట్టువు ముందు తాను తలెత్తుకోలేకుండా చేసింది. భార్యపైన పీకలవరకూ కోపం వచ్చింది అవినాష్‌కి.

అదే సమయంలో-

రెండవ గదిలోనూ- ఇంచుమించు అటువంటి రగడే జరుగుతోంది.

ఎంతో ఆర్తితో, కాముకత్వంతో ఎదురుచూసిన వినోద్‌కి ప్రమదకు బదులు, తనకి స్వయానా చెల్లెలయిన బిందు దర్శనమిచ్చేసరికి ఎక్కిన నిషా అంతా సర్రున దిగిపోయింది వినోద్‌కి. అదెలా జరిగిందో వెంటనే బోధపడలేదతనికి. బోధపడ్డాక భార్య మీద పట్టరాని ఆగ్రహం కలిగింది. ఎదురుగా వుంటే పీక పిసికి చంపేయాలన్నంత కసి పెరిగింది.

''నాగరికత ముసుగులో స్నేహితుడి భార్యను అనుభవించాలని వువ్విళ్లూరిన నీకు సాటి ఆడదయితేనేం... తోడబుట్టినదయితేనేం? కేవలం రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే చెల్లెళ్లయితే... తోడబుట్టని కారణంగా అన్య కాంతలంతా అనుభవింపదగినవారే ననుకుంటే... నీ తల్లి, చెల్లి, ఏ స్త్రీ కూడా పవిత్రంగా, పతివ్రతగా మిగలలేదురా లోకంలో.'' ఆగ్రహంతో ఊగిపోతూ అన్నగారిని చెడామడా తిట్టింది బిందు.

అవాక్కయిన వినోద్ ''హు!'' అంటూ హుంకరించి తలపట్టుకుని

మత్తెక్కించే గదిలోని వాతావరణం... కళ్లెదుట నిలుచున్న అందాల అతివ... కొత్త రుచుల ఆలోచనా మత్తు.. తలకెక్కిన నిషా... క్షణం కూడా ఆగనివ్వడం లేదతన్ని... గది తలుపులు మూసేసి ఆమె వైపు అడుగులు వేశాడు. గోడవైపు తిరిగి తలవంచుకుని నిలుచుందామె. ''కమాన్ డియర్! సిగ్గులు కౌగిట్లో వొలకబోయాలిగాని ఇలా గోడపాలు చేస్తే ఎలా?'' అంటూ ఆమెకు చేరువగా వెళ్లాడు.



బెడ్‌మీద చతికిలబడ్డాడు. పొంగ ‌స్తున్న దుఃఖాన్ని చెంగుచాటున దాచుకుంటూ బయటకు పరుగెత్తింది బిందు.

అదే సమయంలో సుమలత కూడా దుఃఖాన్ని పంటి బిగువునా, కంటి మరుగునా అదిమిపడుతూ గదిలోం విసురుగా వెళ్లిపోయింది.

అవమానంతో, రోషంతో కందిపోయిన వదనాలతో లాంజ్‌లోకి వచ్చారు అవినాష్, వినోద్‌లు. అక్కడ కుర్చీల కులాసాగా వెనక్కి వాలి తమనే పరిశీలిస్తున్న ప్రమద, అఖిలలను చూడగానే వారికి వుక్రోషం, వుద్రేకమూ తన్నుకు వచ్చాయి.

''ప్రమదా!'' గర్జించాడు అవినాష్ కోపంగా. ''నీకెంత పొగరు? నా పైకి నా చెల్లెల్నే వుసిగొలుపుతావా?'' అంటూ అరిచాడు.

''నీకింత ధైర్యం ఎలా వచ్చింది? నన్నెదిరించి మన విషయం నా చెల్లెలితో చెబుతావా?'' అంటూ అఖిలమీద విరుచుకుపడ్డాడు వినోద్.

అప్పుడు నోరు తెరిచింది ప్రమద- ''ఎస్! మీ చెల్లెలికీ, వినోద్ చెల్లెలికీ విషయం చెప్పి మీ నీచత్వాన్ని వే ము ఎక్స్‌పోజ్ చేసినమాట నిజమే. కామాంధకారంలో కన్ను తెలియని మీకు, నాగరికత ముసుగులో వూబిలో దిగబడబోతూన్న మీకు మంచిగా నచ్చచెప్పాలని చూసాము నేను, అఖిలాను. కాని, మీరు వినిపించుకోలేదు. మీ అహంకారంతో బలవంతంగా మా చేత వ్యభిచరింపచేయాలనుకున్నారు. తాళి అనే కళ్ళెం చేతిలో వుందికదా అని మీ ఇష్టం వచ్చినట్లు మమ్మల్ని ఆడించాలనుకున్నారు. అందుకే మీ కుహనా నాగరికతను ఎక్స్‌పోజ్ చేయడానికి పూనుకున్నాం మేము...''

''షిట్! మమ్మల్ని ఎక్స్‌పోజ్ చేస్తున్నామన్న భ్రమతో మీ అనాగరికతను చాటుకున్నారు మీరు'' మధ్యలోనే ఆమె పలుకులను త్రుంచివేస్తూ అన్నాడు అవినాష్. ''ప్రాణ స్నేహితులు ఒకరి భార్యలనొకరు మార్చుకోవడం... ఇటీజ్ నాట్ అన్‌కామన్, ఇట్స్ జస్ట్ ఏ గేమ్!''

''దీనిని మార్చుకోవడం అనరు. భార్యలను తార్చుకోవడం అంటారు!'' ఆవేశంగా అంది ప్రమద.

''బుల్‌షిట్ వెస్ట్‌లో ఇది జస్ట్ ఏ ఫన్! హై సొసైటీకి చిహ్నమిది. కాదన్న వారిని కంట్రీబ్రూట్స్ అంటారు'' అన్నాడు వినోద్.

దాంతో తాడెత్తున లేచింది అఖిల. ''వ్యభిచారానికి నాగరికత ముసుగును కప్పి, ఫ్యాషన్ పేరిట ఒకరి భార్యలనొకరు అనుభవించడమనేది మన సంస్కృతీ, సంప్రదాయం కాదురా. పరాయి స్త్రీ సోదరితో సమానమన్నది మన దేశంలో అన్ రిటెన్ రూల్. భారతనారి నరనరానా జీర్ణించుకుపోయిన ధర్మసూత్రం. ఫన్నూ, ఫ్యాషనూ అంటూ పిచ్చి పిచ్చి వేషాలేస్తే ఈ దేశంలోని ఆడది సహించి వూరుకోదు'' అంది.

''నాన్సెన్స్! మరీ అతిగా ఆలోచిస్తున్నారు మీరు'' అన్నాడు అవినాష్. ''మీరిద్దరూ ఒకరినొకరు అక్కా అని పిలుచుకుంటున్నారు. మమ్మల్ని బావగార్లంటున్నారు. బావలు మరదళ్లను కోరుకోవడంలో తప్పేముంది? ఇందులో నీతికొచ్చిన ముప్పేముంది?'' లాజికల్‌గా మాట్లాడాననుకుని మురిసిపోతూ వినోద్ వంక చూసాడతను.

''అయినా భర్తలం మాకు లేని అభ్యంతరం మీకేమిటి?'' అన్నాడు వినోద్.

''షటప్!'' అంటూ అరిచింది ప్రమద పిచ్చెక్కిన దానిలా. ''భర్తకు ... భార్యను తార్చేవాడని కాదు. కష్టసుఖాల్లో భార్యను భరించేవాడని. ... నాగరికత మండే కొరివిలాంటిది. మీలాంటి పురుగులు అనాలోచితంగా ... దాపులకు పోతే మండి మసయిపోతారు'' అంది అఖిల వొళ్లు మండిపోతూంటే.

ఆ యువతుల ఆవేశం చూసి జంకారు మిత్రులిద్దరూ.

''ఓకే ప్రమదా! ఏదో సరదా కొద్దీ ఆ ప్రతిపాదన చేసాము'' అని అవినాష్-

''ఒకరినొకరం పంచుకోవడం వల్ల మన స్నేహం మరింత పటిష్టమవుతుందనీ, ఒకే ఫ్యామిలీలా కలిసిపోవచ్చనీ అనుకు న్నాం'' అంటూ వినోదూ ప్లేటు ఫిరాయించారు.

''కమాన్, బెడ్‌మీది మల్లెలు నిట్టూరుస్తున్నాయి. లెటజ్ డూ జస్టిస్ టుదెమ్'' అన్నాడు అవినాష్ భార్య చేయి పట్టుకుంటూ.

విదిలించి కొట్టింది ప్రమద. ''మీ నిజస్వరూపం తెలిసాక కూడా మీతో కాపురం చేస్తామని ఎలా అనుకున్నారు?'' అంది నిరసనగా.

తెల్లబోయిన అవినాష్, ''వాడ్డూయూ మీన్?'' అన్నాడు.

''మీకు విడాకులివ్వడానికి నిర్ణయించుకున్నాం మేము'' జవాబిచ్చింది అఖిల.

''నాన్సెన్స్! విడాకులు తీసుకుని ఈ సమాజంలో బ్రతకగ్గలమనే? మీ జీవితాలు తెగిన గాలిపటాలవుతాయి'' ఎగతాళిగా అన్నాడు వినోద్.

''యూ డోంట్ వర్రీ ఎబౌటిట్'' అంది ప్రమద ఎగతాళిగా.

''ప్రమదా డోంట్ బీ ఫూలిష్'' అన్నాడు అవినాష్ కటువుగా. ''మేము మగ మహారాజులం, మళ్లీ పెళ్లి చేసుకోగలం. కాని, మీ బ్రతుకులే చిత్తుకాగితాలయిపోతాయి''.

అదోలా నవ్వింది ప్రమద. ''కోర్టులో మీ నిజస్వరూపాలను, నీచ స్వభావాలనూ మేము బయట పెట్టినపుడు ఏ ఆడపిల్ల మిమ్మల్ని పెళ్లాడటానికి ముందుకొస్తుందో అదీ చూద్దాం'' అంది.

''నో, యూ కాంట్ డూ దట్!'' అన్నాడు వినోద్ కంగారుగా.

ఊహించని తిరుగుబాటుకి ఖంగుతిన్నారు మిత్రులు. వాళ్లిద్దరూ కోర్టులో అసలు విషయం బయటపెడితే తమ పరపతి, పరువు మురికికాలువలో కలిసిపోతుంది. సంఘంలో తలెత్తుకు తిరగలేరు.

అందుకే ''ప్రమదా! తప్పయిపోయిందని వొప్పుకుంటున్నాం కదా! తాళి కట్టినవాళ్లం- ఆమాత్రం క్షమించలేరా?'' అంటూ బ్రతిమాలాడు అవినాష్.

''సారీ మాన్! సెంటిమెంట్సుతో మా సాఫ్ట్‌కార్నర్ మీద దెబ్బతీయాలని ప్రయత్నించకండి... నువ్వు కట్టిన తాళి నా మెళ్లో వురిత్రాడులా అనిపిస్తోంది'' అంటూ మెరుపులా మెళ్లోని తాళిని తీసి విసిరికొట్టింది ప్రమద.... అఖిలా అదే పని చేసింది.

★

